To
డాక్టర్ మన్మోహన్ సింగ్
ప్రదాన్ మంత్రి
భారత్ ప్రభుత్వం

సౌత్ బ్లాక్, రైసిన హిల్
న్యూ ఢిల్లీ
ఇండియా-110 011.

ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్గఢ్, జార్ఖండ్, మహారాష్ట్ర, ఒరిస్సా మరియు వెస్ట్ బెంగాల్ రాష్ట్ర ఆదివాసీ ప్రాంతాలలో, మునుపెన్నడూ లేని విధంగా, మిలిటరీ దళాలను మోహరింపజేయాలనే భారత ప్రభుత్వ నిర్ణయం మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. మావోయిస్టులను సమూలంగా నిర్మూలించి, ఆయా ప్రాంత ప్రజలను, వారి ప్రాబల్యం నుండి విముక్తులను చేస్తాము అని ప్రభుత్వం దీనికి వివరణ ఇచ్చింది. కానీ వారు తలపెట్టబోయిన ఈ మిలిటరీ చర్య, అక్కడ నివాసం ఉండే లక్షలాది నిరుపేదల దైనందిన జీవితాలను చెల్లాచెదురు చేస్తుందనీ, సామూహిక వలసలకు కారణభూతం అవుతుందనీ, పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తుందనే కనీస విషయాన్ని గమనించడం లెదు. ప్రభుత్వం పై వ్యతిరేకతను అణచివేసే ప్రయత్నంలో, పేద ప్రజలను వేటాడడం అసమంజసం, అనాగరికం. ప్రస్తుతం కొనసాగుతున్న పారా మిలిటరీ దళాల ఆందోళనలూ, వాటికి ఊతం ఇచ్చే భారత సేనలూ, ఆ రెంటికీ సహాయ సహకారాలు అందించే ప్రభుత్వ సంస్థలూ, ఇప్పటికే చత్తీస్గఢ్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో అంతర్యుద్ధ వాతావరణాన్ని తలపింపజేస్తున్నాయి. ప్రభుత్వం చేపట్టబోయే ఈ సైనిక చర్య ఆదివాసీ జనాలలో ఆకలి, పేదరికం, నిరాదరణ, అభద్రతా భావాలను కలగజేయడమే కాకుండా, వాటిని ఇంకా పరిసర ప్రదేశాలకు ప్రాకేలా చేస్తోంది.

1990 తొలినాళ్ళలో, ప్రభుత్వ చట్టాలు కొత్త ఉదార వాదాన్ని అనుసరించిన నాటి నుండీ మ్రగ్గిపోయే పేదరికం, నిరాశాజనక జీవన విధానం, రాష్ట్రంలో జరిగే హింసాకలాపాలతో కలగలిపి, ఇదే దాదాపు అన్ని ఆదివాసీ వర్గాల భవితవ్యం అయ్యింది. వారికి కొద్దో, గొప్పో అందుబాటులో ఉన్న అడవులు, పచ్చిక భూములు, నదీ జలాలు, ఇతరత్రా ప్రకృతి వనరులు అన్నీ, స్పెషల్ ఎకనామిక్ జోన్ల (శేZస్) రూపంలోనో, ఖనిజాలు, ముడి సంపదల త్రవ్వకాలకో, 'అభివృద్ధీ పేరిట పారిశ్రామిక ప్రాజెక్టులు, ఐటీ పార్కుల కోసమో, మెల్లమెల్లగా ప్రభుత్వం తన హస్తగతం చేస్కుంటోంది. ఏ ప్రాంతాల్లో అయితే ప్రభుత్వం సైనిక చర్య చేపట్టనుందో, అవి ఖనిజ వనరులతో, అటవీ, జల సంపదలతో తులతూగుతూ, ఎన్నో వ్యాపార సంస్థల ఆక్రమణలకు మూలకేంద్రంగా ఉన్నాయి. చాలా సందర్భాల్లో ప్రభుత్వ సహకారంతో వ్యాపార సంస్థలు అటవీ ప్రాంతాల్లోకి చొచ్చుకునిపోవడానికి చేసిన యత్నాలు, అక్కడి ఆదివాసీ జనాల తీవ్ర ప్రతిఘటనలతో ఫలించలేదు. ఇపుడు మన ముందున్న భయం ఏమిటీ అంటే, ఉగ్రవాద నిర్మూలన నెపంతో, ప్రభుత్వం ఆ ప్రదేశాల్లోకి ప్రవేశించి, స్థానిక నిరసనలను అణచివేసి, మెల్లగా అక్కడి వనరులను, తద్వారా అక్కడి ప్రజలను, ఈ వ్యాపార సంస్థలకు దారాదత్తం చేసేయవచ్చు. పెరిగిపోతున్న సాంఘిక అసమానతలు, కొనసాగుతున్న దోపిడీలు, పేట్రేగుతున్న హింసావాదాలు, అణగదొక్కబడుతున్న అహింసాపూరిత ప్రతిఘటనలు మొత్తం కలగలిపి, అశాంతి, అభద్రతా భావాలుగా మారి, చివరికి ఆ పేద ప్రజలు సంఘ విద్రోహులు గా మారడానికి దోహదమౌతున్నాయి. భారత ప్రభుత్వం సమస్య యొక్క మూలాన్ని అర్థం చేసుకోకుండా, సైనిక చర్యకై

ఆదేశించడం, పేదరికాన్ని నిర్మూలించడం కోసం కాదు, ఆ పేదలనే నిర్మూలించడానికేమో అనిపిస్తోంది.

మా అభిప్రాయంలో, ప్రభుత్వం గనుక తన సొంత ప్రజల బాధలను పరిష్కరించకుండా. సైనిక బలగాలతో వారిని తమ సేవకులుగా చేస్కోవాలి అనుకుంటే, భారత ప్రజాస్వామ్యానికి ఇంతకన్నా తీవ్ర అఘాతం ఇంకోటి ఉండదు. వారికి లభించే స్వల్పకాలిక విజయం కూడా సందేహాస్పదమే. ప్రపంచంలో ఇప్పటిదాకా జరిగిన ఎన్నో తిరుగుబాట్లలో, సామాన్యులు పడిన దరిద్రపు ఇక్కట్ల గురించి ఇంక చెప్పనే అక్కర్లేదు. మేము భారత ప్రభుత్వాన్ని కోరేది - సత్వరమే తాము తలపెట్టిన సైనిక చర్యలను నిలిపివేయలి, దారిద్ర్యానికీ, ముఠాకోరు సంస్థల దోపిడీలకీ దారి తీసి, అంతర్యుద్ధ వాతావరణాన్ని కలుగజేసే మిలిటరీ దళాల మోహరింపులను ఇంకెన్నడూ భారత ప్రభుత్వం చేపట్టకూడదు. ప్రజాస్వామిక ఆలోచనలు ఉన్న ప్రతీ ఒక్కరిని మా ఈ అభ్యర్ధనలో భాగస్వాములు కావాల్సిందిగా కోరుతున్నాము.

అరుంధతి రాయ్
అమిత్ భాడురి
సందీప్ పాండే
మనోరంజన్ మొహంతి
ప్రశాంత్ భూషణ్
నందిని సుందర
కోలిన్ గొంసల్వేస్
అరవింద్ కేజ్రీవాల్
హరి కుంజ్రు
దిపాంకర్ భట్టాచార్య
బెర్నార్డ్ దే మెల్లో
స్వప్న బనేర్జీ - గుహ
గూటం నవ్లఖ
ఉమా చక్రవర్తి
ఆనంద్ చక్రవర్తి
మధు భాడురి
అరుంధతి దురు
సుమంతా బనేర్జీ
నజీబ్ ముబర్కి
సుభాష్ గతడే

నోఅం చోమ్స్కీ, USA
డేవిడ్ హార్వేయ్, USA

మైఖేల్ లేబోవిట్జ్
ఇంటర్నసిఒనల్, Venezuela
జాన్ బెల్లామి ఫోస్టర్, USA
గాయత్రీ చక్రవోర్తి స్పివాక్, USA
జేమ్స్ స్కట్, Yale University, USA
మైఖేల్ వాట్స్, UC, Berkley, USA
మహ్మూద్ మందని, Columbia Universrity, USA
మిర నిర్, film-maker, USA
అభ సుర, M.I.T., USA
రిచర్డ్ పీట్, Editor, Human Geography, USA